


**అధ్యక్షులు**
**హెన్రీ బి. ఐరింగ్ చే**
ప్రథమ అధ్యక్షత్వములో
మొదటి సలహాదారులు

# ఆయన లేచెను

యేసు క్రీస్తు పునరుత్థానము యొక్క నిజమైన సాక్ష్యము, నిరీక్షణ మరియు దృఢ నిశ్చయం రెంటికి మూలాధారమైయున్నది. మరియు ఇది దేవుని యొక్క ఏ బిడ్డకైననూ ఈలాగునే ఉండును. జూన్ 1969లో వేసవికాలపు ఒక దినమున నా తల్లి మరణించినప్పుడు నాకు ఈ విధమైన సాక్ష్యము ఉండెను, అప్పటి నుండి అన్ని సంవత్సరములు నాకు ఇది ఉండెను, మరియు నేను ఆమెను మరలా చూసేంతవరకు కూడా ఈ సాక్ష్యము ఉండును.

తాత్కాలిక ఎడబాటు నుండి వచ్చు దుఃఖము తక్షణమే సంతోషముతో భర్తీ చేయబడెను. ఒక సంతోషపు సంధికి అది ఒక నిరీక్షణ కంటె మరియెక్కువైనది. ఆయన ప్రవక్తల ద్వారా ప్రభువు ఎన్నో విషయములను బయల్పరచెను గనుక మరియు నాకు పునరుత్థానము యొక్క సత్యమును పరిశుద్ధాత్మ ధృవీకరించెను గనుక, పరిశుద్ధమైన మరియు పునరుత్థానము చెందిన మనం ప్రేమించిన వారిని తిరిగి కలుసుకొనునప్పుడు ఏలాగు ఉండునో నా మనస్సులో నేను చూడగలను:

"నీతిమంతుల యొక్క పునరుత్థానములో ఇటువంటి వారే ముందుకు వచ్చును. . . .

"మనందరి యొక్క న్యాయాధిపతియైన క్రీస్తు మరియు దేవుడు ఎక్కడ ఉండునో, ఆ పరలోకములో ఇటువంటి వారి పేర్లే వ్రాయబడును.

"ఆయన స్వంత రక్తమును చిందించి, ఈ సంపూర్ణమైన ప్రాయఃశ్చిత్తపు సహాయముతో, క్రొత్త నిబంధన యొక్క మధ్యవర్తియైన యేసు ద్వారా సంపూర్ణము చేయబడిన న్యాయమైన మనుష్యులే వీరు" (సి మరియు ని 76:65, 68–69).

యేసు క్రీస్తు మరణపు బంధకములను తెంచివేసెను గనుక, ప్రపంచములో జన్మించిన పరలోక తండ్రి యొక్క బిడ్డలందరూ ఎన్నడూ మరణించని శరీరములో పునరుత్థానము చెందెదరు. కాబట్టి ఆ అద్భుతమైన సత్యము యొక్క నా సాక్ష్యము మరియు మీ సాక్ష్యము ఒక కుటుంబ సభ్యుని లేక ఒక స్నేహితుని కోల్పోయిన నష్టము యొక్క మనోవ్యధను తీసివేయగలదు మరియు అది ఆనందపు ఆపేక్షతో మరియు దృఢనిశ్చయముతో భర్తీచేయగలదు.

పునరుత్థానము యొక్క బహుమానము ప్రభువు మనందరికి ఇచ్చెను, ఇందుచేత శారీరక లోపములు లేని శరీరములలో మన ఆత్మలు ఉంచబడును (ఆల్మా 11:42–44 చూడుము). నా తల్లి యవ్వనముగా మరియు ప్రకాశవంతముగా కనిపించును, వయస్సు యొక్క ప్రభావములు మరియు సంత్సరములుగా అనుభవించిన శారీరక బాధలు తొలగిపోవును. ఆమెకు మరియు మనకు అది ఒక బహుమతిగా వచ్చును.

కానీ మనలో ఎవరైతే ఆమెతో ఎప్పటికినీ ఉండాలనుకుంటున్నారో వారు పరలోక తండ్రి మరియు పునరుత్థానము చెందిన ఆయన ప్రియ కుమారుడు మహిమతో ఎక్కడ నివసించుచున్నారో, ఆ సమూహములో అర్హత పొందటకు తప్పక నిర్ణయములు తీసుకొనవలెను. అక్కడ మాత్రమే కుటుంబపు జీవితము నిత్యత్వములో కొనసాగును. మన జీవితములో పనిచేయుచున్న యేసు

క్రీస్తు యొక్క ప్రాయశ్చిːత్తము ద్వారా సిలెస్టియల్ రాజ్యము యొక్క ఉన్నత స్థానము కొరకు నేను మరియు నేను ప్రేమించిన వారు అర్హత పొందవలెనన్న నా దృఢనిశ్చయమును ఆ సత్యము యొక్క సాక్ష్యము పెంచెను (సి మరియు ని 76:70 చూడుము).

నిత్యజీవము కొరకు సంస్కారపు ప్రార్థనలలో ఈ ప్రశ్నకు ప్రభువు మనకు ఒక మార్గదర్శిని ఇచ్చెను అది నాకు మరియు మీకు సహాయపడును. ప్రతీ సంస్కారపు సభలో మన బాప్తీస్మపు నిబంధనలను సరిక్రొత్తవిగా చేసుకొనుటకు మనం ఆహ్వానించబడితిమి.

రక్షకుని ఎప్పుడూ జ్ఞాపకము చేసుకొంటామని మనం ప్రమాణము చేస్తాము. మనకు దయనందించుటకు, మరియు మనము పశ్చాత్తాపమును ఎంచుకొన్నచో మన పాపములన్నింటికి క్షమాపణలు అందించుటకు, మరణం యొక్క బంధకములను తెంచి ఆయన చెల్లించిన మహోన్నతమైన వెలను మనము ప్రశంసించుటకు ఆయన త్యాగము యొక్క గుర్తులు మనకు సహాయము చేస్తాయి.

ఆయన ఆజ్ఞలను గైకొందుమని మనం ప్రమాణము చేస్తాము. లేఖనములను మరియు జీవించియున్న ప్రవక్తల వాక్యములను చదువుటవలన మరియు మన సంస్కారపు సభలలో ప్రేరేపించు ఉపన్యాసకుల మాటలు వినుటవలన మన నిబంధనలు ఆ విధముగా చేయవలెనని మనకు గుర్తుచేయును. ఆ రోజున మనము మరియెక్కువ గైకొనవలసిన ఆజ్ఞలను పరిశుద్ధాత్మ మన మనస్సునకు మరియు హృదయములకు తెచ్చును.

సంస్కారపు ప్రార్థనలలో, మనతో ఉండుటకు పరిశుద్ధాత్మను పంపెదనని దేవుడు ప్రమాణము చేసెను (మొరోనై 4:3; 5:2; సి మరియు ని 20:77, 79). ఆ సమయములో వ్యక్తిగత ముఖాముఖి సమావేశమువలె భావించబడుదానిని దేవుడు నాకు ఇచ్చెదరని నేను కనుగొన్నాను. ఆయనకు సంతోషము కలిగించువాటిని నేనేమి చేసానో, పశ్చాత్తాపము మరియు క్షమాపణ కొరకు నా అవసరమును, మరియు ఆయన కొరకు నేను సేవచేయవలసియున్న పేర్లను మరియు ఆ వ్యక్తుల యొక్క ముఖములు ఆయన నా శ్రద్ధకు తెచ్చును.

కొన్ని సంవత్సరములుగా, పదే పదే వచ్చు ఆ అనుభవము నిరీక్షణ నుండి దాతృత్వము యొక్క భావములలోనికి త్రిప్పెను మరియు రక్షకుని యొక్క ప్రాయశ్చిːత్తము మరియు పునరుత్థానముచే నా కొరకు ఆ దయ తెరచి ఉంచబడెనని నాకు భరోసా ఇచ్చెను.

యేసు తిరిగి లేచిన క్రీస్తు, మన రక్షకుడు, మరియు మన సంపూర్ణమైన ఉదాహరణ మరియు నిత్యజీవితమునకు మార్గదర్శి అని నేను సాక్ష్యమిచ్చుచున్నాను.

---

**ఈ సందేశము నుండి బోధనలు**

"అవి మనకు ప్రయోజనకరముగాను మరియు నేర్చుకొనుటకు ఉండునట్లు లేఖనములన్నిటినీ మనతో తప్పక పోల్చుకొనవలెను" (1నీఫై 19:23). సిద్ధాంతము మరియు నిబంధనలు 20:76–79 లో కనుగొనబడు, సంస్కారపు ప్రార్థనలను చదువుటకు ఆలోచించుము. అధ్యక్షులు ఐరింగ్ బోధించిన సంస్కారపు ప్రార్థనలను గూర్చి చదివిన తరువాత, పరలోక తండ్రి మరియు యేసు క్రీస్తుతో మళ్ళీ జీవించుటకు తిరిగి వెళ్ళుటకు ఆ ప్రార్థనలు ఏలాగు వారి జీవితములకు మార్గము చూపించి మరియు వారికి సహాయపడునో వాటిని గూర్చి ఆలోచించమని మీరు బోధించు వారిని ఆహ్వానించుము.

**యవ్వనస్థులు**

# దేవునితో మీ వ్యక్తిగత ముఖా ముఖి సమావేశము

అధ్యక్షులు ఐరింగ్ బోధించుచున్నదేమనగా మనము సంస్కారపు ప్రార్థనలు వినుచున్నప్పుడు, దేవునితో వ్యక్తిగత ముఖా ముఖి సమావేశము జరుగుతున్నట్లు మనము భావించగలము. అధ్యక్షులు ఐరింగ్ క్రింది మూడు పరిధులను ఆలోచించుచున్నారు. ఈ ప్రశ్నలను మీ దినచర్య పుస్తకములో వ్రాసుకొనుటకు ఆలోచించుము మరియు ఈ నెలలో ప్రతీ ఆదివారము వీటిని యోచించుము. మీరు యోచించి మరియు పరిశుద్ధాత్మ నుండి ప్రభావములను పొందినట్లైతే, వాటిని గూర్చి కూడా మీ దినచర్య పుస్తకములో వ్రాసుకొనవచ్చును.

- దేవుని సంతోషపరచుటకు నేనేమి చేసితిని?
- నేను దేని కొరకు పశ్చాత్తాపము పడవలెను లేక క్షమాపణ అడుగవలెను?
- దేవుడు నన్ను ఎవరికి సేవ చేయవలెనని కోరుకొనుచున్నారు?

© 2013 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశములో ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/12. అనువాద ఆమోదము: 6/12. *First Presidency Message, April 2013* యొక్క అనువాదము, Telugu. 10664 421

దర్శించి బోధించు సందేశము, ఏప్రిల్ 2013

# దేవాలయపు నిబంధనలు

ప్రార్థనాపూర్వకంగా ఈ సందేశాన్ని చదవండి, మరియు మీరు దర్శించు సహోదరీలతో తగిన విధంగా దీనిని చర్చించండి. మీ సహోదరీలను బలపరచుటలో సహాయపడేందుకు మరియు ఉపశమన సమాజమును మీ స్వంత జీవితంలో క్రియాశీలకంగా చేసేందుకు ప్రశ్నలను ఉపయోగించండి. మరిన్ని వివరముల కొరకు, reliefsociety.lds.org కు వెళ్ళుము.

**విశ్వాసము, కుటుంబము, ఉపశమనము**

"దేవాలయములో రక్షణ విధులను తీసుకొనుటవలన ఒక రోజున మన పరలోక తండ్రి యొద్దకు నిత్య కుటుంబ బాంధవ్యంలో తిరిగి వెళ్ళుటకు అది దారిచూపును మరియు దీవెనలతో సంపన్నులగుటచే మరియు పై నుండి వచ్చు శక్తిచే ప్రతీ త్యాగము మరియు ప్రతీ యత్నము యోగ్యత పొందును,"[1] అని అధ్యక్షులు థామస్ ఎస్. మాన్‌సన్ చెప్పెను. మీరు ఇంకనూ దేవాలయమునకు వెళ్ళకున్నచో, పరిశుద్ధమైన దేవాలయపు విధులను పొందుటకు మీరు ఈ విధంగా సిద్ధపడగలరు:

- పరలోక తండ్రి, యేసు క్రీస్తు, మరియు పరిశుద్ధాత్మయందు నమ్మకముంచుట ద్వారా.
- యేసు క్రీస్తు యొక్క ప్రాయఃశ్చిత్తము మరియు పునఃస్థాపించబడిన సువార్త యొక్క సాక్ష్యమును పెంచుకొనుట ద్వారా.
- జీవించియున్న ప్రవక్తను వెంబడించుచూ మరియు ఆమోదించుట ద్వారా.
- దేవాలయ సిఫారుసు కొరకు అర్హత పొందుటకు దశమ భాగమును చెల్లించుచూ, నైతికంగా స్వచ్ఛతగా ఉంటూ, నిజాయితీగా ఉంటూ, జ్ఞానవాక్యమును పాటించుచు, మరియు సంఘము యొక్క బోధనలతో క్రమబద్ధముగా జీవించుటద్వారా.
- ప్రభువు యొక్క రాజ్యము నిర్మించుటకు సహాయము చేయుటకు సమయము, తలాంతులు, మరియు సంపదలను ఇచ్చుటద్వారా.
- కుటుంబ చరిత్ర పనిలో పాల్గొనుట ద్వారా.[2]

అధ్యక్షులు మాన్‌సన్ యింకా బోధించినదేమనగా, "(దేవాలయము) లో చేసిన నిబంధనలను మనము గుర్తుచేసుకొన్నచో, ప్రతీ కష్టమును మనము మరింత ఎక్కువ భరించగలము మరియు ప్రతీ శోధననూ జయించగలము."[3]

### *లేఖనముల నుండి*

సిద్ధాంతము మరియు నిబంధనలు 14:7, 25:13; 109:22

### *మన చరిత్ర నుండి*

"నావూ దేవాలయము యొక్క సమర్పణ తరువాత దానికి 5,000 మంది పరిశుద్ధుల కంటే మరియెక్కువ మంది గుంపువచ్చిరి. . . .

"కడవరి-దిన పరిశుద్ధుల యొక్క (పడమర) ప్రయాణంలో, చలి, ఉష్ణము, ఆకలి, పేదరికము, అస్వస్థత, అపాయములు మరియు మరణముతో (బాధపడినప్పుడు), దేవాలయ నిబంధనల యొక్క బలము, శక్తి మరియు దీవెనలచే వారు (తట్టుకొనబడిరి)."[4]

అనేక ఉపశమన సమాజపు సహోదరీలవలె సేరా రిచ్ కూడా దేవాలయ కార్యకర్తగా సేవ చేసెను. ఆమె యొక్క అనుభవమును గూర్చి చెప్పెను: "విశ్వాసము మరియు జ్ఞానము కొరకు దేవాలయముచే . . . ప్రభువు యొక్క ఆత్మ మాపై కుమ్మరించబడనిచో, ఒకరు అంధకారములో పడినట్టుగా మా ప్రయాణము ఉండును. . . కాని మాకు మన పరలోక తండ్రిలో విశ్వాసము ఉన్నది. . . మేము ఆయనచే ఎన్నుకోబడిన జనులుగా భావించుచున్నాము. . . మరియు చింతించుటకు బదులుగా, మా విమోచన యొక్క దినము వచ్చినదని మేము ఆనందించెదము."[5]

విశ్వాసులైన కడవరి-దిన పరిశుద్ధ స్త్రీలకు ఆ నిర్గమము "అంధకారములో పడుట" కాదు. వారి దేవాలయ నిబంధనలచే వారు ఆమోదించబడిరి.

**వివరణలు**

1. థామస్ ఎస్. మాన్‌సన్, "పరిశుద్ధమైన దేవాలయము- ప్రపంచమునకు ఒక సంకేత దీపము," లియహోనా, మే 2011, 92.
2. నా రాజ్యములో కుమార్తెలు: ఉపశమన సమాజము యొక్క చరిత్ర మరియు కార్యము (2011), 21 చూడుము.
3. థామస్ ఎస్. మాన్‌సన్, లియహోనా, మే 2011, 93.
4. నా రాజ్యములోని కుమార్తెలు, 29–30.
5. నా రాజ్యములోని కుమార్తెలు, 30 లో సేరా రిచ్.

### *నేనేమి చేయగలను?*

1. నేను దేవాలయములో క్రమముగా ఆరాధించుచున్నానా?

2. దేవాలయపు దీవెనలు పొందుటకు నా సహోదరీలను నేను ప్రోత్సహించుచున్నానా?

© 2013 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశములో ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/12. అనువాద ఆమోదము: 6/12. *Visiting Teaching Message, April 2013* యొక్క అనువాదము, Telugu. 10664 421